01ATP03F_01ATP03F.qxd 03-07-2025 PM 10:48 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 04 జూలై 2025 

# భిక్షాటనలో సిడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి





గ్రామాల్లో భిక్షాటన చేస్తున్న రఘువీరారెడ్డి, తదితరులు

**అనంతపురం, జులై 3, ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం లో షిరిడి సాయి మందిరంలో ఈనెల 10వ తేదీన గురు పౌర్ణమి సందర్భంగా అన్న దానం చేసేందుకు వీలుగా సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీమంత్రి నీలకంఠా పురం రఘువీరారెడ్డి గురువారం భిక్షాటన చేశారు. నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఛైర్మన్ హోదాలో రఘువీరారెడ్డి ఇతర భక్తులతో కలిసి జోల బట్టి నీలకంఠాపురం,గోవిందపల్లి,ముద్దులపల్లి, సంకెపాలెం గ్రామాల్లో భిక్షాటన చేసి డబ్బులు, బియ్యము తదితర వాటిని భక్తులతో స్వీకరించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ ప్రొఫెసర్ సదాశివరెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కొణిజేటి రోశయ్య మంత్రివర్గాల్లో కీలక మంత్రిగా, పిసిసి అధ్యక్షుడు, తదితర పదవులలో రాణించి ప్రస్తుతం సిడబ్ల్యుసి సభ్యునిగా కొనసాగుతున్నారు. గత కొన్నేళ్లుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్నిస్తూవస్తున్నారు. అందులో భాగంగా తన స్వగ్రామమైన నీలకంఠాపురంలో ఎన్నో ఆలయాలు నిర్మించి కర్ణాటక, ఆంధ్ర భక్తుల ఆదరణ పొందారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో బాగంగా గురు పౌర్ణమి కార్యక్రమానికి అవసరమైన బియ్యం, బేడలు కోసం, భక్తులను ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేసేందుకు నీలకంఠాపురం రఘువీరారెడ్డి బిచ్చాటన చేసినట్లు తెలుస్తోంది.

# మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు..!

-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

-ఉరవకొండ మండలం మెపిడి గ్రామంలో 2వ రోజు 'సపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం

-ఇంటింటి వెళ్లి సంక్షేమాభివృద్ధికి వివరిస్తూ రచ్చబండ ద్వారా సమస్యలపై ఆరా తీసిన మంత్రి



మోపిడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



మహిళా రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్



సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందిస్తున్న మంత్రి

**ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త**

మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొంటూ రెట్టింపుస్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలతో అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనతో తొలి అడుగు' కార్యక్రమం 2వ రోజు ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో జరుగగా మంత్రి పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న మంత్రికు ఘన స్వాగతం లభించగా తొలుత స్థానిక ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అధికారులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సమస్యలపై ఆరా తీసారు. వివిధ సమస్యలపై వెంటనే స్పందిస్తూ తగిన పరిష్కారాలకై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉంది..సంక్షేమ ఫలాలు అందుతున్నాయా అంటూ ఆరా తీసారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులకు ప్యాడ్స్, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి కాసేపు వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఈవోఆర్డీ పి.సతీష్‌కుమార్, ఏవో బి.రామకృష్ణుడు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో సుజాత, వెలుగు ఏపీఎం శివయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, విద్యుత్ ఏఈ గురుమూర్తి, ఎంఈవో ఈశ్వరప్ప, టీడీపీ నాయకులు విజయభాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, యర్రగుంట్ల వెంకటేష్, వి.సుంక రత్నమ్మ, బీజేపీ నాయకులు మాదినేని లక్ష్మినారాయణ, ధనుంజయ ఆచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం

- పార్టీ పరిశీలకులతో కలిసి అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనవతపురం కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ఎంపిక తుది దశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ సంస్థాగత ఎన్నికలపై అర్బన్ టిడిపి కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు కర్నూల్ అర్బన్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్‌చౌదరి, కుమ్మర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పోతులయ్య, అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మినారాయణ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి నూతన కమిటీల ఎంపికపై చర్చించారు. నగర కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లపై కసరత్తు నిర్వహించారు. ఇప్పటికే నూతన కమిటీల ఎంపిక తుది దశకు వచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. త్వరలోనే నగర కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లను ప్రకటిస్తామని తెలిపారు. ఇందుకోసం అందరి అభిప్రాయాలు స్వీకరించామని, పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క నాయకునికి అన్యాయం జరగదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# తుంగభద్ర జలాశయానికి భారీగా వరద..!

- 12 గేట్లు ఎత్తి దిగువకు 59,260 క్యూసెక్కుల నీరు విడుదల
- ప్రస్తుతం జలాశయంలో 78 టీఎంసీలు దాటిన నీటి నిలువ
- ఈనెల 10న హెచ్ఎల్‌సీకు నీటిని విడుదల చేసే అవకాశం



నీటితో కళకళలాడుతున్న తుంగభద్ర జలాశయం



జలాశయం 12 గేట్లు ఎత్తి దిగువకు నదిలోకి నీటికి విడుదల చేస్తున్న దృశ్యం

జూనియర్ ఎన్టీఆర్ మాకు ఆదర్శం

టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి హరికృష్ణ ముద్దుబిడ్డ సినిమా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని జాతీయస్థాయి ఉత్తమ నటుడిగా గుర్తింపు పొందిన జూనియర్ ఎన్టీఆర్ మాకు ఆదర్శం. టీం తారక్ ట్రస్టు సభ్యులుగా మేమంతా సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.



టీం తారక్ ట్రస్టు, పామిడి

**ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త**

కర్నాటక రాష్ట్రంలో తుంగభద్ర జలాశయానికి ఎగువ నుండి భారీగా వరద వచ్చి చేరుతోంది. దీంతో గురువారం డ్యాం అధికారులు 12 క్రస్ట్‌గేట్లు ఎత్తి దిగువకు నదిలోకి 59,260 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలుకాగా ప్రస్తుతం 78 టీఎంసీలకుపైగా నీరు నిల్వ ఉంది. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి నీటిని నిలువ చేయరాదని నిపుణులు సూచించిన విషయం తెలిసిందే. దీంతో అందుకు అనుగుణంగా ఎగువ నుండి వస్తున్న నీటిని యథాతథంగా దిగువకు విడుదల చేస్తున్నారు. నీటి పారుదల సలహా మండలి సమావేశంలో చేసిన తీర్మాణ మేరకు హెచ్ఎల్‌సీ ప్రధాన కాలువకు ఈనెల 10వ తేదీన నీటిని విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది.

# ముస్లిం మైనార్టీల సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ లక్ష్యం

-నియోజకవర్గంలోని ఇమామ్ మౌజాంలకు ఇంటి కల సాకారం చేస్తాం - అన్ని మండలాల్లో షాదిఖానా నిర్మాణాలు

- మైనార్టీల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



సమావేశానికి హాజరైన ముస్లిం మైనార్టీలు

**కదిరి, జులై 3 ప్రభాతవార్త**

ముస్లిం మైనార్టీల సంక్షేమమే, కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మదరసా ఏ దారుల్-ఉలుమ్-పుర్కానియా మసీదులో ముస్లిం మత పెద్దలతో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ముస్లిం మైనార్టీ సోదరులకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మసీదుల్లో పనులు చేస్తున్న ఇమామ్, మౌజాంలకు ఇంటి కల సాకారం చేస్తామని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎంత మంది ఇమామ్, మౌజాంలు ఉన్నారో వారి వివరాలను అందజేయాలన్నారు. కదిరి నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముస్లిం మైనార్టీలని నియోజకవర్గ వ్యాప్తంగా మైనార్టీ రుణాలు 450 మంజూరు అయ్యాయని, అదనపు రుణాల కోసం ఇప్పటికే విజయవాడలో ఉన్నతాధికారులు కూడా మాట్లాడామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో షాధిఖానాలు నిర్మిస్తామన్నారు. ఇందుకోసం మైనార్టీలు ఆ మండలంలో ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని స్థల సేకరణ చేయాలని సూచించారు. ఇందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. కదిరి-హిందూపురం రహదారిలో 2014 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు అయిన మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాలలో పెండింగ్ పనులను పూర్తి చేసి త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని, కళాశాల పూర్తి అయితే మైనార్టీ విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా సుమారు 1000 మంది పిల్లలకు మేలు జరుగుతుందన్నారు. రాజకీయాల్లో కొంత మంది తమ అవసరాల కోసం అపోహలు సృష్టించి వారు పబ్బం గడుపుతారన్నారు. తాను ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేస్తానని, ఎన్నికల అనంతరం కుల మతాలకు అతీతంగా పేదల కోసం ఎమ్మెల్యేగా పని చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. వచ్చే నాలుగేళ్లలో ముస్లిం మైనార్టీల అభివృద్ధికి నియోజకవర్గంలో ఏవైనా అవసరమైతే ముస్లిం మత పెద్దలు సలహాలు సూచనలు అందిస్తే వాటిపై ఆలోచించి అమలు చేయుటకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామసుబ్బారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, పీఠాధిపతి సయ్యద్, షామీర్, ఖాద్రి మౌలానా, సమివుల్లా కస్మి, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు మురళీకృష్ణ, టీడీపీ నాయకులు బావుద్దీన్, ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

# చంద్రబాబునగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

- చంద్రబాబు ప్రజల మధ్య ఉండి, ప్రజల కోసం పనిచేస్తున్నారు - ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం రూరల్, జులై 03 ప్రభాతవార్త**

30 ఏళ్ల సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారని అనంతపురం అర్బన్ నియోజకవర్గం రుద్రంపేట పంచాయతీ పరిధిలోని చంద్రబాబు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడులక్ష్మి నారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. తమకు ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతు న్నాయని కొందరు చెప్పగా మరికొందరు స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కొన్ని కారణాలతో పథకాలు అందని వారి వివరాలను కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి సేకరించారు. మరోవైపు గతంలో మీ ఇంటికిమీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో తమకు ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఉందని ఓ మహిళ చెప్పగా దానినిపరిష్క రించడంతోపాటు కాలనీలో విద్యుత్ లైన్లన్నీ మార్చవేశారు. దీనిని గుర్తు చేస్తూ మాట ఇస్తే దానిమీద నిలబడే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి అని కాలనీవాసులు అన్నారు. ఒక మహిళ ఒకింత ఉద్వేగంగా మాట్లాడుతూ గతంలో తన ఇంటి పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఉందని ప్రాణాపాయ స్థితిలో ఉన్నామని చెబితే మీరు ఐదు మంది చచ్చిపోతారంటే ట్రాన్స్ ఫార్మర్ మార్చాలా అంటూ ఎగతాళి చేశారని గుర్తు చేసుకున్నారు. అదే ఎమ్మెల్యే దగ్గుపాటికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సమస్యను పరిష్కరించాల న్నారు. తాము ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను రెండు నెలల లోపు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

అమరావతి నిర్మాణం పూర్తి చేయకుండా మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 40 వేల కోట్లకు పైగా అమ రావతిలో ఖర్చుచేసి వేగం గా నిర్మాణం చేపడుతు న్నార న్నా రు. 2029 కంతా అమరా వతి నిర్మాణం పూర్తవుతుందన్నా రు. ఇప్పటికే రాష్ట్రం లో 9.50 లక్షల కోట్ల రూపా యలు పెట్టు బడులు తీసుకొచ్చారని 8.50 లక్షల మందికి ఉద్యోగాలు కూ డా కల్పించారన్నారు. అర్బన్ నియోజకవర్గం లో జాబ్ మేళా నిర్వహించి 2,500 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొర వతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నా యని తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీఇచ్చా రన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధినిసరిగాచెప్పు కోలేకపోయామని. ఈసారి ఆ తప్పు జరగనివ్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.



సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గౌస్ మొద్దిన్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మాజీ కార్పొరేటర్ రాజారావు, సరళ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర సెక్రెటరీ మోహన్ కుమార్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, బాలప్ప, ఎస్‌ఎం భాష, వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం, వెంకట రాముడు, కొత్తకోట కాసిం, కదిరప్ప, వడ్డే భవాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు సంతృప్తి మేరకు ఉండేలా

# చిత్తశుద్ధితో పాజిటివ్ రెస్పాన్స్ ఉండాలి





కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త**

ప్రతి శాఖ వారు ప్రజలకు అందిస్తున్న సేవలు సంతృప్తి వుండేలా చిత్తశుద్ధితో చేపట్టాలని, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజా స్పందన సమీక్ష ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని, అన్ని శాఖల వారు సదరు అంశానికి సంబందించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్డీఏ, సివిల్ సప్లైస్, వైద్య ఆరోగ్య, ఏపిఎస్ఆర్టీసి, మున్సిపాలిటీ, ల్యాండ్ అండ్ సర్వే, అన్న క్యాంటీన్లు, విద్యుత్ తదితర సంబంధిత శాఖల పనితీరుకు సంబంధించి ఐవిఆర్ఎస్ ప్రశ్నల అనాలసిస్ సర్వేపై జూమ్ కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించి ఐవిఆర్ఎస్ అనాలిస్ సర్వే సంబంధించి పిపిటి తయారు చేయాలని సంబంధించిన శాఖ అధికారులు ఆదేశించారు. శాఖలకు సంబంధించి ప్రజల్లో మరింత సంతృప్తిస్థాయి, పాజిటివ్ రెస్పాన్స్ పెరగడానికి అధికారులు మరింత బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

జాతీయ సదస్సులో మున్సిపల్ చైర్మన్ .... 2 >>

ఈనెల 5వ తేదీన బి .టి .పి పనులు తిరిగి ప్రారంభిస్తాం

ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తాం

ఇక నుంచైనా పద్దతి మార్చుకోండి

అరాచకం, అశాంతి, అస్థిరతను సృష్టించే ప్రయత్నం చేస్తున్న జగన్

సుపరిపాలనపై ఇంటింటికి కరపత్రాల పంపిణీ

4 >>

02ATP27_02ATP27.qxd 03-07-2025 PM 10:36 Page 1



## జాతీయ సదస్సులో మున్సిపల్ చైర్మన్



సదస్సులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్

హిందూపురం టౌన్ జులై 03 ప్రభాతవార్త

హర్యానాలోని గురుగ్రామ్ లో జరుగుతున్న జాతీయస్థాయి మున్సిపల్ మేయర్లు, చైర్ పర్సన్ ల సదస్సులో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్ పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సును లోక్సభ స్పీకర్ ఓంబిర్లా, హర్యానా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల పాత్ర, వాటి బలోపేతానికి ప్రజాప్రతినిధులు అవలంబించవలసిన విధివిధానాలపై అనుభవజ్ఞులు శిక్షణ ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయిలో రెండు రోజులు పాటు జరిగే ఈ సదస్సులో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్ కూడా పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహానికి మరమ్మతులు

హిందూపురం టౌన్ జులై 03 ప్రభాతవార్త



పనులను పరిశీలిస్తున్న వేణురెడ్డి

ఈనెల 8న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా హిందూపురం పట్టణంలోని పరిగి బస్టాండ్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మరమ్మతులు చేపడుతున్నారు. మరమ్మతుల పనులను హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత వేణు రెడ్డి గురువారం పరిశీలించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వేణురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివ, అంబేద్కర్ నగర్ నవీన్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు గ్రామ సభ నిర్వహణ



గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంత బాబు

కంబదూరు, జూలై 03, ప్రభాతవార్త

కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామ సమీపంలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం రంగంలో అనుబంధ సంస్థగా ఉన్న ఏపీ ఎన్ హెచ్ ఏ ఎల్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థలు సంయుక్తంగా నిర్ణయించాయి. ఇందులో భాగంగా చెన్నంపల్లిలో గురువారం కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంత బాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ మేరకు స్థానిక రైతులు, ప్రజల అభిప్రాయాలను



గ్రామ సభకు హాజరైన రైతులు, ప్రజలు

అధికారులు సేకరించారు. గ్రామ సభలో ఆర్డిఓ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు పలువురు రైతులు భూములను లీజుకు ఇచ్చేందుకు మొగ్గుచూపుతున్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ గ్రామసభలో స్థానిక సర్పంచ్ కోకా ముత్యాలమ్మ , తహశీల్దార్ బాలకిషన్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, సంస్థల ప్రతినిధులు శివకుమార్ బాలాజీ, సర్వేయర్లు గ్రామ రెవెన్యూ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ

బ్రహ్మ సముద్రం. జులై 3 ప్రభాతవార్త



రికార్డులు తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి పి.రమ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గ్రంథాలయ పన్ను వివరములు అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న గ్రంథాలయ పన్ను బకాయిలు వెంటనే వసూలు చేయుటకు కృషి చేయవలెనని, గ్రంథాలయ అభివృద్ధికి సెస్ అత్యవసరమని తెలియజేశారు. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి. ఎర్రిస్వామి మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## భూమి పూజ కార్యక్రమం విజయవంతం చేయండి కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం జూన్ 3 ప్రభాతవార్త



భూమి పూజ కార్యక్రమ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రైతుల జీవనాడి అయిన బీడీపీ ప్రాజెక్ట్ సాగునీటి కాలువ పనులు పున ప్రారంభం కార్యక్రమం శనివారం మధ్యాహ్నం నాలుగు గంటలకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు అధ్యక్షతన పలువురు మంత్రులతో కాలువ పనులు ప్రారంభం చేయు కార్యక్రమంలో భాగంగా గురువారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు భూమి పూజ చేయు స్థలంలో పరిశీలించారు శనివారం జరిగే భూమి పూజ కార్యక్రమం కు మండల వ్యాప్తంగా ఉన్న మండల నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ కార్యక్రమం ను విజయవంతం చేయవలసినదిగా మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు పత్రికా ప్రకటన ద్వారా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రజలకు హాని కలిగించే కెమికల్ పరిశ్రమలు వద్దు



విలేకరులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు లోకేష్

డి.హిరెహాళ్, జులై 3, (ప్రభాతవార్త)

ప్రజల జీవనానికి ఆటంకం కలిగిస్తూ అనారోగ్యం పాలు చేసే కెమికల్ పరిశ్రమల స్థాపన అనుమతులు రద్దు చేస్తూ భవన నిర్మాణాలను తక్షణం ఆపివేయాలని సిపిఎం మండల కార్యదర్శి లోకేష్డిమాండ్ చేశారు. గురువారం డి.హిరెహాళ్ మండలం ఓబుళాపురం గ్రామం పరిసర ప్రాంతాల్లో స్థాపిస్తున్న లోహిత కెమికల్ పరిశ్రమ అనుమతులను తక్షణం రద్దు చేస్తూ భవన నిర్మాణాలు చేపట్టకుండా పనులను వెంటనే ఆపివేయాలని ఆయన తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే కెమికల్ ఫ్యాక్టరీలకు నూతన అనుమతులు తక్షణమే మంజూరు చేయరాదని ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గి అనుమతులు మంజూరు చేస్తే బాధ్యత ప్రజలతో కలిసి సిపిఎం పార్టీ విడతలవారీగా నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ప్రాంతాల లో ఇలాంటి భయంకరమైన కెమికల్ ఫ్యాక్టరీల నిర్మాణాలను చేపట్టకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రంగానికి సిపిఎం పార్టీ తరపున విన్నవిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రధానంగా ఈ కెమికల్ ఫ్యాక్టరీలు ఈ ప్రాంతంలో నిర్మిస్తే ఓబులాపురం గ్రామంతో పాటు ఆ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలలోని ప్రజలు అనారోగ్యాల బారిన పడతారన్నారు. అదేవిధంగా ఈ ఫ్యాక్టరీల నుండి వెలువడే కాలుష్యం వల్ల ఆయా ఫ్యాక్టరీల చుట్టూ ఉన్నటువంటి రైతుల పొలాలు భూసారాన్ని కోల్పోయి పంటలు పండని పరిస్థితులు ఏర్పడతాయని దీంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన దుర్భరమైన పరిస్థితులు నెలకొంటా యని అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి కెమికల్ ఫ్యాక్టరీలకు అధికారులు అనుమతులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని తద్వారా ప్రజల యొక్క ప్రాణాలను రైతులు పండించే పంటలను కాపాడాలని ఆయన తెలిపారు. అధికార యంత్రాంగం ఇలాంటి కెమికల్ ఫ్యాక్టరీల నిర్మాణాలకు అనుమతులు ఇస్తే కనుక ఆయా కెమికల్ ఫ్యాక్టరీల చుట్టూ ఉన్నటువంటి గ్రామాలలోని ప్రజలు రైతులను కూడగట్టుకుని కెమికల్ ఫ్యాక్టరీల నిర్మాణాన్ని ఆపే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అధికారులను సిపిఎం నాయకులు హెచ్చరించారు. కావున ప్రజల యొక్క అభిప్రాయాలకు అనుగుణంగా అధికారులు తక్షణమే స్పందించి ఓబులాపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నటువంటి కెమికల్ ఫ్యాక్టరీల నిర్మాణాలను తక్షణమే ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, పార్టీ సభ్యులు వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యాపారులు అసోసియేషన్‌ను సంప్రదించండి



సమావేశమైన ఆల్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

డి.హిరెహాళ్, జులై 3, (ప్రభాతవార్త)

నూతనంగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునేవారు ఆల్ మర్చంట్ అసోసియేషన్‌ను సంప్రదించి అసోసియేషన్అనుమతితో వ్యాపారం ప్రారంభించాలని ఓబులాపురం సింగల్ విండో మాజీ అధ్యక్షులు, ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కోరి మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలోని సందీప్ మినరల్స్ దుకాణం ఆవరణలో డి.హిరెహాళ్‌కు చెందిన ఆరు మర్చంట్ అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సభ్యుల చర్చ అనంతరం తీర్మానం మేరకు కొత్త వ్యక్తులు వ్యాపార దుకాణాలు ప్రారంభంకి ముందు అసోసియేషన్ సభ్యులను సంప్రదించి అసోసియేషన్ సభ్యుల అనుమతి మేరకు దుకాణాలు ప్రారంభించాలని నిర్ణయించారు. రాంపురం కు చెందిన ఓ వ్యాపారి కిరాణా దుకాణం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో ప్రారంభించడంతో ఆల్ మర్చంట్ అసోసియేషన్‌కు తెలియకుండా దుకాణం ఏర్పాటుకు సన్నాహాలు చేసుకోవడం సమంజసం కాదని అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ ఎవరైనా కొత్తవారు నూతన వ్యాపారం కు శ్రీకారం పుడితే అసోసియేషన్ను సంప్రదించి సభ్యుల సూచన మేరకు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇది ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకొని నూతన వ్యాపారం కు శ్రీకారం చుట్టాలని వారు సూచనలిచ్చారు.

## సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు సన్నాహాలు!

కంబదూరు, జూలై 03, ప్రభాతవార్త

కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామ సమీపంలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఏపీ ఎన్ హెచ్ ఏ ఎల్ , నీడ్ క్యాప్ ప్రభుత్వ రంగ సంస్థలు నిర్ణయించాయి. ఇప్పటికే కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత్ బాబు ఆధ్వర్యంలో అనువుగా ఉన్న భూములను సేకరించేందుకు అధికారులు సన్నహాలు చేస్తున్నారు . సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు 30 సంవత్సరాల పాటు భూములను లీజుకు తీసుకొనేందుకు రెవెన్యూ అధికారులు , సంస్థ ప్రతినిధులు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజలు, రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన భూమిని రైతులు ఆయా సంస్థలకు లీజుకు ఇచ్చినట్లయితే సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు సులభతరం అవుతుంది. ఈ సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వేల కోట్ల రూపాయల ఖర్చు అయ్యే అవకాశం ఉందని సంస్థల ప్రతినిధులు భావిస్తున్నారు. మరొకవైపు బీడుగా ఉన్న భూములకు మహర్దశ రానుందని కొందరు రైతన్నలు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు. 200 మందికి పైగా రైతులు భూములను లీజుకు ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్ట్ ఏర్పాటు అయితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు రైతుల అభిప్రాయాలను పూర్తిస్థాయిలో సేకరించి ఎటువంటి సమస్యలు లేకుండా సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆర్టీసీ కార్మిక పరిషత్ రీజినల్ చీఫ్ వైస్ ప్రసిడెంట్‌గా యం.ఎర్రిస్వామి

-ఉత్తర్వులు వెలువరించిన రాష్ట్ర కార్యదర్శి ఇ.డి.ఆంజనేయులు



కార్మిక పరిషత్ రీజినల్ చీఫ్ వైస్ ప్రసిడెంట్ యం.ఎర్రిస్వామి

ఉరవకొండ, జూల్ 3 ప్రభాతవార్త

ఏపీఎస్ ఆర్టీసీ కార్మిక పరిషత్ అనంతపురం రీజినల్ చీఫ్ వైస్ ప్రసిడెంట్‌గా ఉరవకొండ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా (ఇ.577636) పనిచేస్తున్న ప్యాపిలి యం.ఎర్రిస్వామిను ఎన్నుకోవడం జరిగిందని కార్మిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శి ఇ.డి.ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు ఈ ఎన్నిక జరిగిందన్నారు. ఈ సందర్భంగా యం.ఎర్రిస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను అందరి సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## భూసేకరణ నష్టపరిహారంపై సమావేశం

- భూ నష్టపరిహారంపై రైతులతో చర్చ
- పరిహారం ఎక్కువగా ఇప్పించాలని రైతుల వినతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ నటరాజ్

చిలమత్తూరు, జూలై 3 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలం టేకులోడు గ్రామ పంచాయతీ పరిధిలోని భూములను పారిశ్రామిక కారిడార్ నిర్మాణం నిమిత్తం భూ సేకరణ నష్ట పరిహారంపై రైతుల నుండి అభిప్రాయ కార్యక్రమం గురువారం టేకులోడులో నిర్వహించారు. తహశీల్దార్ నటరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు శ్రీనివాసరావు, సురేంద్రబాబులు హాజరయ్యారు. తొలుత తహశీల్దార్ నటరాజ్ భూసేకరణపై మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన యువకుడు ఇంతియాజ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం టేకులోడులో భూసేకరణ చేపట్టి ఎకరాకు 25 లక్షల రూపాయల వరకు ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అధికంగా వుండాలని, భూములు కోల్పోయిన రైతుల పిల్లలకు ఉపాధి కల్పించడంలో స్థానికంగా ఏర్పాటయ్యే పరిశ్రమల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కియా పరిశ్రమలో స్థానికులకు ప్రాధాన్యత లేదని, తమిళనాడు, కర్నాటక యువతకే ఉపాధి ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వడంతో భూములు కోల్పోయిన కుటుంబీకుల పిల్లల పరిస్థితి ఏంటని, ఇలాంటి పరిస్థితులు తమ రైతులకు, స్థానిక యువతకు రాకూడదని విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి తాము, రైతులందరూ సహకరిస్తామన్నారు. ఈ విషయాలపై మాజీ కన్వీనర్ రంగారెడ్డి, ఎమ్మెల్యే పిఏలు శ్రీనివాసరావు, సురేంద్రలు మాట్లాడుతూ గత ప్రభుత్వం భూసేకరణ చేపట్టిన నష్ట పరిహారం రైతులకు అందించి పరిశ్రమలు నెలకొల్పారా లేదా అన్న విషయాలు రైతులకు స్పష్టంగా తెలుసని, రాష్ట్రంలోనే మరో చోటుకి తరలివెళ్లే పరిశ్రమలను సిఎం చంద్రబాబు వద్ద ఒత్తిడి తెచ్చి వలస వెళ్ళిన రైతులు, కూలీలు, యువతకు ఉపాధి కల్పించాలనే ఆశయంతో పరిశ్రమల ఏర్పాటు టేకులోడులోనే జరగాలని ఎమ్మెల్యే బాలకృష్ణ పట్టుబట్టి సిఎం వద్ద సానుకూలంగా పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పించారన్నారు. రైతులకు భూ నష్టపరిహారంపై ఎమ్మెల్యే బాలకృష్ణ ద్వారా న్యాయమే జరుగుతుందని రైతులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. లేపాక్షి భూముల వ్యవహారం ఎప్పుడూ కొలిక్కి రావడానికి సమయం పడుతుందని పెనుకొండలో కియా తరహా ఇక్కడ కూడా ఎయిర్ బేస్ కంపెనీ ఇలా ప్రత్యేకతతో కూడిన మల్టీ కంపెనీ ఏర్పాటు సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ సన్నద్ధంగా వుండి ఈ ప్రాంతం, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి తోడ్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, తహశీల్దార్ నటరాజ్, ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, మండల కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు నాగరాజు, లక్ష్మినారాయణ, అంజినప్ప, గౌరీశంకర్, అశ్వర్థప్ప, జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పులమతిలో సుపరిపాలనలో తొలి అడుగు

-వందశాతం సంక్షేమ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది -ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి, నాయకులు



ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని పులమతి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు జయప్ప, మారుతిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, మారుతిప్రసాద్‌లు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం తదితర పథకాలను దిగ్విజయంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలతో పాటు నోటుపుస్తకాలు, దుస్తులు, బూట్లు, తదితర సామాగ్రిని అందచేయడం చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల మేరకు వంద శాతం సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ప్రతి పంచాయతీకి 52 లక్షలు నిధులు కేటాయించి సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. పాడిరైతులకు గోకులం షెడ్లు ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఇంటింట సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకులు సూర్యప్రకాష్, రామాంజనమ్మ, సిరివరం కిష్టప్ప, అశ్వర్థనారాయణ, కొటిపన్న, నారాయణప్ప, నరసింహులు, వీరశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, మండల సమైక్య అధ్యక్షురాలు అరుణమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో కోలాహలంగా చిన్న సరిగెత్తు

-పీర్లను ఊరేగించి ప్రత్యేక ప్రార్థనలు

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త

మోహ ర్రం పండుగ వేడుకల్లో భాగంగా గురువారం చిన్న సరిగెత్తు ఉరవకొండలో కోలాహలంగా జరిగింది. వివిధ పీర్ల చావిళ్లలో కొలుదీర్చిన పీర్లను డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పీర్లను దర్శించుకొని ప్రత్యేక చదివింపులు నిర్వహించి తులాభారాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం పెద్ద సరిగెత్తు జరుగనుండగా ఆదివారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రదేశం అదేరోజు సాయత్రం జలధి కార్యక్రమాలు జరుగనున్నాయి.



గురువారం చిన్న సరిగెత్తులో భాగంగా కాసీంపీరా పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

## గొర్రెల మందపై చిరుత దాడి

- భయాందోళనలో ప్రజలు

అగళి, జులై 3 ప్రభాతవార్త

అగళి మండలంలో గత నెల రోజులుగా చిరుతతోపాటు చిరుత పిల్లలు సంచరిస్తున్నాయి. బ్యాడిగెర, గాయత్రి కాలనీ సమీపంలో నెల రోజులపాటు గొర్రెలపై, మూగ జీవాలపై చిరుత దాడి చేసింది. అయినా ఫారెస్ట్ అధికారులు పట్టించుకోలేదు. నిన్న రాత్రి పురుసొంగన పల్లి, రామనపల్లి గొర్రెల మందపై చిరుత దాడి చేసి నాలుగు గొర్రెలను తినింది. ప్రజలు చిరుత సంచరిస్తున్న విషయాన్ని తెలుసుకుని భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకునిచిరుతలను బంధించి ఫారెస్ట్‌లోవదలాలని కోరుతున్నారు.

## కూటమి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

అగళి, జూలై 3 ప్రభాతవార్త

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. అందులో భాగంగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపిఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసమూర్తి ఆదేశాలతో మండలంలోని ఆలూడి పంచాయితీకి తెలుగుదేశం పార్టీ నాయకులు వ ఎళ్లి ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఈకార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు రాష్ట్రంలో విధ్వంసాన్ని సృష్టించిందని, కూటమి ర్రుభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాలలో తీసుకుపోతోందని తెలిపారు. ఎన్నికల హామీలో తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిందని, అందులో ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్‌పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి మొదటి నెలలోనే 1000 పెంచడంతోపాటు పాత బకాయిలను కలిపి ఇచ్చిన ఘనత చంద్రబాబుది అన్నారు. గతంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అమ్మఒడి కింద ఒక విద్యార్థికి మాత్రమే తల్లుల ఖాతాల్లోకి జమా చేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం కింద ఇంటిలో ఎంత మంది ఉంటే అందరికీ 13000 వేల ప్రకారం తల్లుల ఖాతాల్లోకి జమా చేసిన ఘనత చంద్రబాబుది అన్నారు. దీపం పథకం కింద సిలెండర్లు అందజేస్తున్నామని, నిరుద్యోగులకు మెగా డిఎస్సీ, మడకశిరలో మందుగుండు సామాగ్రి పరిశ్రమ, సోలార్ విద్యుత్ ఏర్పాటుకు అవకాశం, రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్ల మంజూరు, లాంటివి చేయడంతోపాటు వారం రోజుల తర్వాత గతంలో రైతు భరోసా కింద కేంద్ర నిధులతోపాటు 14000 అందిస్తే, కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద వచ్చేవారం విడతల వారీగా 20వేలు అందిస్తుందని తెలిపారు. కొత్తగా రేషన్‌కార్డుల మంజూరు, వందలాది మంది రైతులకు ట్రాన్స్ ఫార్మర్ల పంపిణీ, ఇలా ఇవన్నీ మీకు అందాయా అని ఇంటింటికీ వ ఎళ్లి కరపత్రాలను, చేసిన అభివృద్ధిని హామీ ఇ వ్వని వాటిని కూడా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 206 అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదలకు 5రూపాయలకే అన్నం అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో మరికొన్ని అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, క్లస్టర్ కన్వీనర్ శివకుమార్, మార్కెట్‌యార్డు మెంబర్ శిల్పా కెంచు యాదవ్, మాజీ కన్వీనర్ కుమారస్వామి, మాజీ ఎంపిపి బసవరాజు, మాజీ ప్రెసిడెంట్ పుట్ట నరసప్ప, మాజీ డీలర్ నరసింహప్ప, యూనిట్ ఇన్‌చార్జ్ నరసింహరాజు, పంచాయితీ అధ్యక్షులు నరసింహప్ప, జనసేన అధ్యక్షులు భానుప్రకాష్, నరసింహమూర్తి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రిత్యా నేరం

- డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.మహమ్మద్ షఫీ



మహిళలకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.మహమ్మద్ షఫీ

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రిత్యా నేరమని రాకెట్ల పీహెచ్‌సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.మహమ్మద్ షఫీ అన్నారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో గురువారం ఆయన మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.మహమ్మద్ షఫీ మాట్లాడుతూ కొందరు తల్లిదండ్రులు మగ బిడ్డలపై మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి కడుపులో ఉన్నది ఆడబిడ్డని తేలితే అబార్షన్లు చేయిస్తున్నారని ఇది చట్టరిత్యా నేరమన్నారు. బాల్య వివాహాలవల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని అబ్బాయికు 21 సంవత్సరాలు, అమ్మాయికు 18 సంవత్సరాల వయసు నిండిన తరువాతే వివాహం చేయాలన్నారు. ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు వివాహానికి పాల్పడితే 1098 నంబర్‌కు ఫోన్‌చేసి సాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో హెబ్సిబా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘన సత్కారం

- పాఠశాలకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం



ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన దృశ్యం

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త

పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో వివిధ పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల ఆధ్వర్యంలో జరిగిన వీడ్కోలు సభలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ఎ.గోపాల్ ఎస్ఎ (ఇ), సాకే భాస్కర్ ఎస్ఎ (ఆర్ఎస్), ఎ.గోపాలకృష్ణ ఎస్ఎ (పిఎస్), పి.వి.శ్రీనివాసులు ఎస్ఎ (మ్యాథమెటిక్స్), పార్వతి, (ఎస్జీటీ), ఎం.ఋషేంద్రస్వామి పిఎస్ హెచ్ఎం, శివప్రసాద్ (ఎసీ జటీ), రేణుక (ఎస్జీటీ)లను శాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈక్రమంలోనే బదిలీపై కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా స్వాగతం పలికాలి. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందించిన విశేష సేవలను కొనియాడారు.

# కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఇస్తాం

## నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ దళితులను అక్కున చేర్చుకున్న ఘనత వైఎస్ జగన్ దికూటమి దౌర్జన్యాలను తిప్పికొడదాంవైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జూలై 3 ప్రభాతవార్త

:పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ రాబోవు రోజుల్లో గుర్తింపు ఇస్తామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు.వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెమీద నరసింహులు అధ్యక్షతన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ దళితులను అక్కున చేర్చుకున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేశారన్నారు. దళిత మహిళను హోంమంత్రిని చేశారని గుర్తు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం ఏకంగా రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. వైఎస్ జగన్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గంపై దాడులు అధికమ య్యాయని అన్నారు. పార్టీలో ఎవరికైనా విభేధాలు ఉంటే పక్కన పెట్టి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. డిబీటీ, నాన్ డీబీటీ కింద ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. దళితులను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేశామన్నారు. రాజకీయ, సామాజిక న్యాయం చేశామని తెలిపారు. పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు అభ్యసించేలా చేశామన్నారు. పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభిస్తే అప్పటి ప్రతిపక్ష నేతలు వ్యతికించిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరితపించిన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడలో 205 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమయ్యాయని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ విభాగం ముందుండాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజనులు పట్టుకొమ్మలని అన్నారు. దళితుల సమస్యలపైనే కాకుండా గ్రామ స్థాయిలో నెలకొ న్న సమస్యలను కూడా వెలుగులోకి తీసుకురావాలని తెలిపారు. రానున్న రోజుల్లో మం డల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ సమావేశాలు నిర్వహిం చాలని సూచించారు. మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమి టో చూపించా లన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామి నేషన్లు కూడా వేయకుండా చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. దళితుల్లో నాయకత్వం లేకుండా చూడాలన్న కుట్ర జరుగు తోందని, అందులో భాగంగానే మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో ప్రతి ఒక్కరూ వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సూచిం చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను వివరించా లన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

# ప్రతి ఒక్కరు తల్లి పేరు మీద ఒక చెట్టు నాటాలి

## - మై భారత్ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మైభారత్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మై భారత్ ఆఫీస్ నందు ఏక్ పేడ్ మా కే నామ్ పై యువతకు క్విజ్, పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. పల్లవి, డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ జే.శ్రీనివాసులు, ప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, సక్షమ్ జిల్లా అధ్యక్షులు సుంకు వేణుగోపాల్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత. కె.జయమారుతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు జీవితంలో తల్లి, తండ్రి గురువుల మీద భక్తి గౌరవాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తల్లి మీద ప్రేమతో వారి యొక్క ప్రత్యేక రోజులలో ఒక చెట్టు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అలాగే రాబోవు కాలంలో వర్ష కాలం వస్తుంది కనుక విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ పుడమితల్లి రుణం తీర్చుకోవడం కోసం మీ యొక్క తల్లి పేరు మీద చెట్లను నాటాలి అని పేర్కొన్నారు. అలాగే అతిథుల చేతుల మీదుగా మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బా గంగా క్విజ్, పెయింటింగ్‌లో గెలుపొందిన యువతకి మెమెం టో, కేంద్రప్రభుత్వంచే జారి చేసిన ప్రశంసా పత్రాలను అతిథుల చేతుల మీదుగా అందివ్వడం జరి గింది. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ విద్యార్థినీ ఎస్.నవనీ. వాలంటీర్లు వంశీ, కార్తీక్,ఆఫీస్ సిబ్బంది సాయినాథ్, రూబీ, యువతీ యువకులు పాల్గొన్నారు.



ప్రశంతా పత్రాలను అందుకున్న విద్యార్థులు

# ఎస్.వి.డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు "సహకార వ్యస్థ" పై అవగహన సదస్సు

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

103వ ఐవైసి 2025లో భాగంగా అనంతపురము జిల్లా ఎస్.వి.డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు "సహకార వ్యస్థ" పై అవగహన సదస్సు నిర్వహించారు. గురువారం స్థానిక వైస్ ఛైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం, అనంతపురం 103వ ఐవైసి 2025లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయల సీమ సహకార శిక్షణ కేంద్రం, అనంతపురము, సీనియర్ ఇన్స్పెక్టర్ / సి.ఇ.ఒ. అనం తపురము ఎం.బి. మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము జులై మొదటి శనివారం నిర్వహించడం జరుగుతుంద న్నారు. అంతర్జాతీయ సహకార సమితి ఆదేశానుసారం 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార దినోత్స వము గుర్తించబడినది. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యా ప్తంగా ఉన్న అన్ని సహకార సంఘాలు వివిధ అంశాలపై జులై 01వ తేది నుండి జులై 06వ తేది వరకు అంతర్జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేసియున్నారు. సీనియర్ ఇన్స్పెక్టర్ / సి.ఇ.ఒ, అనంతపు రము జిల్లా ఎం.బి. మురళీమోహన్ మాట్లాడుతూ.. సహ కార రంగం అవసరం, వాటి ప్రాధాన్యతను గురించి వివరిస్తూ వ్యవసాయ అభివృద్ధి కొరకు తక్కువ ధరలకే విత్తనాలు, ఎరువులు, మార్కెటింగ్ చేయాలని సూచించారు. సహకార రంగం పై యువతలో చైతన్యం కల్పించేందుకు కళాశాలలో కోర్సులు నిర్వహించాలని అలాగే విద్యార్థి సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం అనంతపురము, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, ఎం.శ్రీనాథ్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల కోసం ప్రాజెక్టుల నమోదు


అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

2025-26 విద్యా సంవత్సరమునకుగాను కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇన్స్‌ఫైర్ మనక్ అవార్డుల కోసం ప్రాజెక్టుల నమోదు కార్యక్రమం మొదలైందని, జిల్లాలోని అన్ని యాజమాన్యలలోని పాఠశాలలు 6 నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతికి కనీసం ఒక్క ప్రాజెక్టు చొప్పున మొత్తం కనీసం ఐదు ప్రాజెక్టులు ఆన్‌లైన్‌లో ఇన్‌స్పైర్ మనక్ వెబ్‌సైట్‌లో నమోదు చేసేలా సైన్స్, గణిత ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశా ఖాధికారి యం.ప్రసాద్‌బాబు, జిల్లా సైన్స్ అధికారి యం.బాలమురళీ కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన పెంపొందించుటకు, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధన పట్ల ఆసక్తిని సమస్యలను శాస్త్రీయ కోణంలో పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించి నూతన ఆవిష్కరణల నైపుణ్యాలను ఏర్పరచి, శాస్త్ర సాంకేతిక రంగాల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన చక్కని వేదిక ఇన్స్‌ఫైర్ మనాక్ (ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్స్‌ఫైర్ రీసెర్చ్)ను వినియోగించుకొని విద్యార్థులతో నూతన ఆలోచనలతో సైన్స్‌ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రతి పాఠశాల నమోదు చేయించాలని వారు తెలిపారు. ఈ స్కీమ్ క్రింద ఎంపికైన ప్రతి ప్రాజెక్టుకు రూ.10వేలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని కావున ప్రతి సైన్స్, గణిత ఉపాధ్యాయుడు విద్యార్థులను ప్రోత్సహించాలని వారు తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని ఉప విద్యాధికారులు, మండల విద్యాశాఖాధికారులు తమతమ పరిధిలో సమీక్షిస్తూ ఉండాలని, రాష్ట్రంలోనే మన జిల్లా నుంచి ఎక్కువ నామినేషన్లు వచ్చేలా వారు ఉపాధ్యాయులకు మార్గ దర్శనం చేయాలని తెలిపారు. సందేహాలకు జిల్లా సైన్స్ అధికారి యు.బాలమురళీ కృష్ణని సంప్రదించవలెనని వారు తెలిపారు.

# రీ సర్వేని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

శింగనమల, జూలై 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని మట్లగొందిలో జరుగుతున్న రీ సర్వేని గురువారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్ఆర్‌సి తిప్పేనాయక్ పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని ఆకులేడు లోలూరు గ్రామంలో ప్రజా స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన అర్జీలపై ఆయన విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను వేగవం తంగా పరిష్కరించాలని, ముఖ్యంగా ఆకులేడు గ్రామంలో జలజాక్షిణి అనే మహిళకు 4.85 ఎకరాల భూమి ఉంటే, కాని రీ సర్వే జరిగిన సమయంలో ఐదు మంది రైతులను ఒకే ఎల్‌పిఎం ఏర్పాటు చేయడంతో ఆమెకు 12 ఎకరాల 32 సెంట్ల భూమిని చూపిస్తుండటంతో ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం వర్తించడం లేదని, జిల్లా కలెక్టర్‌కు స్పందన గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దానిపై సమస్యను పరిష్కరించేందుకు గ్రామానికి వచ్చినట్లు, అయితే ఆమె భూమి ప్రభుత్వ భూమి డీ ఫారం కావడంతో డీ ఫారంను రాష్ట్ర ప్రభుత్వమే హోల్డ్‌లో ఉంచి నందున ఎల్‌పిఎం తీసివేసేందుకు వీలు కావడం లేదని, ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన లబ్దిదా రులకు తెలిపారు. ఆయన వెంట తహశీల్దారు శేషారెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు పి.నారా యణస్వామి, ఆర్ఐ బసిరున్, విఆర్ఓలు నిరంజన్‌రెడ్డి, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.




రీ సర్వే అధికారులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ కలెక్టర్

# స్మార్ట్ మీటర్లు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాల్సిందే

## - సెకి ఒప్పందాలు రద్దు చేయాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని శ్రీనగర్‌లో క్యూ ఆర్ కోడ్ ద్వారా ముఖ్యమంత్రికి ప్రజలు ఫిర్యాదు చేశారు. ప్రజలపై విద్యుత్ బారాలు మోపేలా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్ల ను అమర్చరాదని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శ్రీ నగర్‌లో విద్యుత్ భారాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం దృష్టికి ఈ ప్రజా సమస్యలను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదులు చేసేలా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఇంటింటికి పంపిణీ చేసి ప్రజలు ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించారు. సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సెకి ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు భారాలపై ప్రభుత్వానికి అర్జీ పెట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాకముందు లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు బిగింపు వేగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లను కమర్షియల్ కనెక్షన్లకు బిగిస్తున్నారని తెలిపారు. అపార్ట్మెంట్‌లకు బిగించడానికి సిద్ధం చేస్తున్నారని రాబోవు కాలంలో ఇంటి వినియోగదారులకి రైతులకు మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగిస్తారని తెలిపారు. దీని వల్ల విద్యుత్ భారం పెరుగుతుందన్నారు. సెకిఒప్పందాలను రద్దు చేయాలని స్మార్ట్ మోటార్లను బిగింపు ఆపాలని, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ ఒప్పందాలను రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారులకి పిలుపునిచ్చారు. సెల్ ఫోన్‌లో క్యు ఆర్ కోడ్‌ను క్లిక్ చేసి ప్రభుత్వానికి మీ వ్యతిరేకతను తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు వలి, ప్రకాష్, జీవ, కుమార్, రాఘవ, హరికృష్ణ, పాల్, మాబు తదితరులు పాల్గొన్నారు





ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న సిపిఎం నేతలు

# వంటావార్పుతో ఇంజనీరింగ్ కార్మికులు నిరసన





వంటావార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

అనంతపురం జూలై 3 ప్రభాతవార్త


గత14 రోజులుగా నగరపాలక సంస్థ కార్యాలయం ముందు సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో గురువారం శిబిరం వద్ద వంట వార్పు తో నిరసన చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ( ఏపీ ఎం ఈ డబ్ల్యూ ) యూనియన్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ లోని ఇంజనీరింగ్ విభాగం కార్మికులు విధులను బహిష్కరించి ఆందోళన చేపడుతున్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యం. భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే. లోకేష్ నాయుడు, నగర నాయకులు సూర్యనారాయణ, పుల్లయ్య, నూర్ భాషా, సురేష్ బాబు, జగదీష్ , రవిశంకర్ రెడ్డి తదితర కార్మికులు అందరూ పాల్గొన్నారు.

# శాంతినారాయణకు ప్రతిభా పురస్కారం

## - పలు సాహితీ సంస్థల శుభాకాంక్షలు

అనంతపురము, జూలై 3 ప్రభాత వార్తబ్యూరో

ప్రసిద్ధ నవలా కథా రచయిత, కవి, కాలమిస్టు, సాహిత్య సేవకుడు డా.శాంతి నారాయణకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023వ సంవత్సరానికి నవలా/కథా విభాగంలో ప్రతిభా పురస్కారం ప్రకటించింది. ఈ సందర్భంగా డా.శాంతి నారాయణకు శ్రీశ్రీ కళావేదిక, అభ్యుదయ రచయితల సంఘం, సాహిత్య భార తి, ఉమ్మడిశెట్టి సాహిత్య ట్రస్ట్, జిల్లా రచయితల సంఘం, తెలుగు వెలుగు, సాహిత్య భారతి, స్పందన అనంతకవుల వేదిక, సాహితీ స్రవంతి, మానవత, అనంత సాహితీ ప్రస్థానం ట్రస్ట్, ఉమరాలీషా సాహిత్య సంస్థ, తెలుగు భాషా సంరక్షణ సమితి, తపన సాహిత్య వేదిక మొదలైన సాహితీ సాంస్కృతిక సామాజిక సంఘాలు శుభా కాంక్షలు చెప్పాయి. డా.శాంతి నారాయణ దాదాపు 70 కథానికలు, నాలుగు నవలలు రచించారు. రెండు సంపుటాలు కవిత్వం రాశారు. నాగలకట్ట సుద్దులు రెండు సంపుటాలు ప్రచురించారు. అనంతపురం జి ల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా అద్భుతంగా పనిచేశారు. విమలాశాంతి సాహితీ సామాజిక సేవాసమితి ద్వారా రచయితలకు పురస్కా రాలను, సీనియర్ రచయితలకు జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు.



డా.శాంతి నారాయణ

# సచివాలయ ఉద్యోగులకు బయోమెట్రిక్ తప్పని సరి - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పని చేస్తున్న సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మండల పరిధిలో పని చేస్తు న్న సచివాలయ ఉద్యోగులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ.. ఎక్కువశాతం ఉద్యోగులు బదిలీపై వెళ్తున్నందున తమ పరిధిలోని పనులను పెండింగ్‌లో లేకుండా చూడాలని, ముఖ్యంగా డిజిటల్ అసిస్టెంట్లు తమ వద్ద ఉన్న నగదును పూర్తిగా ప్రభుత్వానికి చెల్లించాలని, అలాగే నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వాలని, ఎల్-1 డివైజరులు తమకు హ్యాండ్ ఓవర్ చేయాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా పంచాయితీ కార్యదర్శిలు వారి వారి గ్రామ పంచాయితీల పరిధిలో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ప్రతాప్, అక్బర్, సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

# గ్రామ సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో 1వ తేది ఉదయం 8 గంటలైనా పింఛన్ పంపిణీ చేయనందుకు మండల పరిధిలోని గ్రామ సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ జులై నెలకు సంబంధించి 1వ తేదిన జరిగే పింఛన్ పంపిణీ ఉదయం 6:30 గంటలకు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ దారుని ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించినట్లు, అయితే కొందరు సచివాలయ సిబ్బంది 7:40 గంటలైనా పెన్షన్ పంపిణీ ప్రారంభించలేదని, కావున ఆ సిబ్బంది అందరూ తగిన సంజాయిషీ నోటీసు మూడు రోజులలోపు ఇవ్వాలని, లేకుంటే వారిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.

# ప్రమాదంలో గాయపడిన పెద్దన్న తమ్ముని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు

కూడేరు, జులై 3 ప్రభాతవార్త

వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన డాక్టర్ ఓ పెద్దన్న తమ్ముడు ముద్దలాపురం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడిని వివిధ ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ మహిళా జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి రాయుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, విహెచ్పిఎస్ కార్యదర్శి కలగళ్ల ముత్యాలు, ఎంజెఎఫ్ జిల్లా కార్యదర్శి చకారి ఎర్రిస్వామి, ఓబుళపతి, సతీష్ తదితరులు ఉన్నారు.



పెద్దన్న తమ్ముని పరామర్శిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

# ఇరువెందులలో ఇరు వర్గాల ఘర్షణ ఒకరు మృతి

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరువెందుల గ్రామంలో గురువారం ఇంటి వద్ద స్థల వివాదంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వర్గానికి చెందిన శంకరయ్య మృతి చెందాడు. మరో వర్గానికి చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసు కున్న శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కౌలుట్లయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్‌లు హుటాహుటిన ఇరువెందులగ్రామానికి వెళ్లి ఘర్షణను అదుపు చేసి గాయాలైన వారిని 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



మృతుడు శంకరయ్య వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

# జిల్లా కేంద్రంలో విజిబుల్ పోలీసింగ్ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు

## - జిల్లా ఎస్‌పి ఆదేశాలతో వాహనాల తనిఖీలో పాల్గొన్న సిఐలు, ఎస్ఐలు





వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాలతో వాహ నాల తనిఖీలో నగర సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. గంజాయి, అక్రమ మద్యం, తదితర వాటివి అక్రమ రవాణా జరగకుండా తనిఖీ చేశారు. అంతేకాకుండా రోడ్డు భద్రతపై దృష్టి సారించారు. ఆటోల్లో అధిక లోడ్‌తో ప్రయాణీకులు తరలించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపకుండా, త్రిబుల్ రైడింగ్ వెళ్లకుండా తనిఖీ చేశారు. అనంతపురం ఒన్ టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఫోర్త్ టౌన్ రూరల్ మరియు ట్రాఫిక్ పోలీసులు ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీ నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నగరంలో వాహనాల రాకపోకలు సులువుగా సాగేలా చర్యలు చేపట్టారు.

# హరహర వీరమల్లు ట్రైలర్ విడుదల

అనంతపురం వైద్యం జులై 3 ప్రభాత వా హర హర వీరమల్లు సినిమా ట్రైలర్ గురువారం అనంతపురం నగరం లోని వి మెగా టాకీస్ లో విడుదల అయ్యింది ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సినిమా ఈనెల 24న విడుదలై విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నియోజ కవర్గం ఇంచార్జ్ లు మంజునాథ్, సాకే పవన్ కుమార్, వాసిగిరి మణికంఠ, శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు, అవుకు విజయకుమార్, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, నగర కార్యదర్శి సంపత్, పార్టీ నేతలు, మెగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



సినిమా ట్రైలర్ విడుదల సందర్భంగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# గూగూడు కుల్లాయి స్వామి తలనీలాలు 25,70,000 రూపాయలు లకు దకించుకున్న రవీంద్రారెడ్డి

నార్పల, జులై 3, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని గుగుడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో వచ్చే తలనీలాల కోసం గురువారం కుల్లాయి స్వామి ఆలయ ఆవరణంలో దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో అనంతపురానికి చెందిన రవీందర్ రెడ్డి 25,70,000/ రూపాయలకు దక్కించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకేతపురం శోభ ఒక ప్రకటనలో తెలిపారు..

# మొహర్రం వేడుకలను శాంతియుతంగా జరుపుకోండి

కూడేరు, జులై 3 ప్రభాతవార్త

మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ రాజు సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టే షన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మొహర్రంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. వ్యక్తి గత, రాజకీయ కక్షలను దృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగడం వంటివి జరగకూడదన్నారు. శాంతియుతంగా, సామరస్యంగా ప్రజలంతా కలిసి మెలిసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను జరు పుకోవాలని ప్రజల మధ్య ఐక్యత, సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షి స్తున్నామన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సి న బాధ్యత నిర్వాహకు లదేనని తెలిపారు.



మాట్లాడుతున్న సిఐ రాజు

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఏపీ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు



మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో ఏపి నాయీబ్రాహ్మణులు

అనంతపురం కల్చరల్, జూలై 3 ప్రభాతవార్త

విజయవాడ తాడేపల్లి లోని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, మాజీ చైర్మన్‌లతో పాటు అనంతపురం అర్బన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో వైసిపి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని.. తమకు రాజకీయంగా అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న అనంత వెంకట్రామిరెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డిలకు జీవితాంతం రుణపడి ఉంటామని శ్రీనివాసులు అన్నారు.

# ఎరిస్వామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి యువ నాయకుడు ఆలూరు ఎరిస్వామిరెడ్డి గురు వారం బెంగుళూరులో వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి స్వయంగా కేక్ తినిపించి ఆలూరు ఎరిస్వామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎరిస్వామిరెడ్డికి కేక్ తినిపిస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

# అరాచకం, అశాంతి, అస్థిరతను సృష్టించే ప్రయత్నం చేస్తున్న జగన్

## - రప్పా రప్పా నరుకుతామనే అసాంఘిక శక్తులను పెంచి ప్రోత్సహిస్తున్నారు - సీఎం చంద్రబాబునాయుడు ప్రశాంతత, అభివృద్ధికి భరోసా ఇస్తూ పాలన - రూ.13వేల కోట్లతో నాడు నిలిపివేసిన 75 కేంద్ర పథకాల పునరుద్ధరణ - చిన్నాభిన్నమైన ఆర్థిక పరిస్థితులను తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం - మోపిడి గ్రామంలో మీడియాతో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రశాంతత, అభివృద్ధిపై భరోసాను ఇస్తూ పాలన సాగిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరాచకం, అశాంతి, అస్థిరతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో గురువారం జరిగిన 'సుపరిపాలనలతో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ మిర్చి, పొగాకు యార్డులకు వెళ్లి పరామర్శలు చేస్తూ మహిళలపై దాడులను చేయిస్తూ..గంజాయి, బెట్టింగు బ్యాచుల విగ్రహావిష్కరణల పేరుతో వెళ్లి తన కారుకింద మనిషి పడితే పట్టించుకోకుండా పక్కకు లాగి పడేసి వెళ్తున్నారని విమర్శించారు. పార్టీ కార్యకర్తలు రప్పా రప్పా నరుకుతామంటే మంచిదేగా అంటూ అసాంఘిక శక్తులను పెంచి ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ విషయమై సమాజంలో ఉన్న ప్రతిఒక్కరూ అప్రమత్తంతో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ఇలాంటి ఆలోచన ధోరణలను సమాజం కూడా కండించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం లో జరుగుతున్న ఆరాచకాలకు మూలం ఎక్కడుంది అనేటువంటిది అందరూ ఆలోచించుకోవాలన్నారు. తమ ప్రభుత్వం భారత రాజ్యాంగం ఏ పాలనైతే చెప్పిందో దానికి నూటికి నూరుశాతం అమలు చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్న మంత్రి ఎన్నికల్లో చెప్పిన హామీల్లో తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్న క్యాంటీన్లు, 4వేల రూపాయలు పింఛన్ అందిస్తూ ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటున్నామని చెప్పారు.



మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

పింఛన్ 1,000 రూపాయలు పెంచేందుకు జగన్ 5 సంవత్సరాలు తీసుకుంటే తాము ఒక్క ఏడాదిలోనే 1,000 రూపాయలు పెంచామన్నారు. అమ్మఒడి కింద జగన్ 40 లక్షల మంది విద్యార్థులకు సాయం అందిస్తే తాము 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద 10వేల కోట్ల రూపాయలు ఇచ్చామన్నా రు. గత ప్రభుత్వంలో 95 కేంద్ర పథకాలను నిలిపివేస్తే దాదాపు 13వేల కోట్లు పెట్టి 75 పథకాలను పునరుద్ధరించడం జరిగిందన్నా రు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన పరిస్థితుల్లో తిరిగి గాడిలోపెట్టి రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం కల్పించే ప్రయత్నం చేస్తున్నామ న్నారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం, అభివృద్ధిచేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

# ఇకనుంచైనా పద్ధతి మార్చుకోండి

## విధుల పట్ల నిర్లక్ష్యం పనికిరాదు - మెనూ ఖచ్చితంగా అమలు చేయండి - వార్డెన్ రూంతో పాటు హాస్టల్స్‌ను శుభ్రంగా ఉంచుకోండి - బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బు కొఠారి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, జూలై 3 ప్రభాతవార్త

నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో గురువారం జిల్లాలోని బీసీ హాస్టల్ వార్డెన్లతో డీడీ ఖుష్బూ కొఠారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ...బీసీ హాస్టల్స్‌ను బలోపేతం చేయడానికి బీసీ వెల్ఫేర్ మంత్రితో పాటు సెక్రెటరీ, డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. అందులో భాగంగా ఇటీవల సెక్రెటరీ బీసీ హాస్టల్‌ను తనిఖీ చేశారన్నారు. అందువలన వార్డెన్లలో మార్పు రావాలన్నారు. కొందరు వారెన్లు అయితే ఏదైనా చెబితే స్పందించడం లేదన్నారు. బాగా పనిచేస్తే మంచి పేరు వస్తుందని, బాగా పనిచేసేవారికి తాము సహకరిస్తామన్నారు. నేను మూడేళ్లుగా జిల్లాలో పనిచేస్తున్నానని, ఏ వార్డెన్ ఏమిటి అన్నది బాగా తెలుసునని, అందులో ఎంత మంది నటిస్తారన్నది కూడా తెలుసునన్నారు. ఇకనుంచైనా అందరు మారాలన్నారు. ఏమైనా సమస్యలుంటే డీడీ, ఏబీసీడబ్ల్యూవోల దృష్టికి తీసుకురావాలన్నారు. నాకు అందరు వార్డెన్లు ఒక్కటేనని, హాస్టల్స్ నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవడంలో ఇక నుంచి రాజీపడనన్నారు. కొందరు వార్డెన్లు డీడీ, ఏబీసీడబ్ల్యూవోలు చెబితే అసలు వినరన్నారు. వార్డెన్లు, వర్కర్లు లీవ్ పెడితే రిపోర్టు పంపరని, యల్లనూరు బీసీ హాస్టల్‌లో ఒక వర్కర్‌ను మరొక హాస్టల్‌కు సర్దుబాటు చేస్తే వారిని రిలీవ్ చేసి తనకు రిపోర్టు ఎందుకు పంపించలేదని వార్డెన్ శివారెడ్డి డీడీ ప్రశ్నించారు. అలాగే తాడిపత్రి బీసీ కాలేజ్ హాస్టల్‌లో 50 మంది విద్యార్థులకు ముగ్గురు వర్కర్లు ఉంటే ఒకరిని మరొక హాస్టల్‌కు సర్దుబాటు చేస్తే రిలీవ్ చేసి తనకు రిపోర్టు ఎందుకు పంపించలేదని వార్డెన్ కవితను ప్రశ్నించారు. అలాగే నార్పల కాలేజ్ గర్ల్స్ హాస్టల్‌లో ఒక వర్కర్ 18 రోజులుగా డ్యూటీకి రాకపోతే ఎందుకు రిపోర్టు పంపించలేదని వార్డెన్ పుష్పను డీడీ ప్రశ్నించింది. పక్కన హాస్టల్స్ కూడా బాగా ఉండాలనే మంచి ఆలోచనతో వర్కర్లను సర్దుబాటు చేసి డీడీ ఆర్డర్ ఇస్తే కొందరు వార్డెన్లు ఆ ఆర్డర్‌ను అమలు చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. వంట పాత్రలను పక్క హాస్టల్‌కు సర్దుబాటు చేసుకోవాలని చెబితే కొందరు వార్డెన్లు వాటిని పైన్ ఎత్తిపెట్టారన్నారు. హాస్టల్స్‌లోని ప్రతి వస్తువు మీది కాదని, అవి ప్రభుత్వానివి అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు అన్నారు. నా తప్పులుంటే పది మందిలో ఒప్పుకోవడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నానన్నారు. హాస్టల్స్‌కు కొత్తగా సన్నబియ్యం వచ్చాయని, ఇప్పటికే నిల్వ ఉన్న పాత బియ్యం బాగా ఉన్నాయో లేదో చూసుకొని వాడుకోవాలన్నారు. హాస్టల్స్‌ను మండల స్పెషల్ ఆఫీసర్లు తనిఖీలు చేస్తారని, అలాగే జిల్లా ఆఫీసర్లు కూడా తనిఖీలు చేస్తారన్నారు. త్వరలోనే ప్రభుత్వం పల్లెనిద్ర కార్యాక్రమం నిర్వహిస్తుం దన్నా రు.



మాట్లాడుతున్న డీడీ ఖుష్బు కొఠారి

వార్డెన్లు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. కర్మయోగి యాప్‌లో 50 రకాల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈ-నామినేషన్ చేయాలని చెబితే వార్డెన్లు స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మీకు మాట వస్తే నాకు వచ్చినట్టేనన్నారు. మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని, రెట్లు విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. హాస్టల్స్‌లో వార్డెన్ రూంతో పాటు పరిసర ప్రాంతాలను కూఆడా శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. మన ప్రవర్తన బాగు ంటే విద్యార్థులు కూడా మారు తారన్నారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో స్టడీ అవర్స్ ఖచ్చితంగా నిర్వహిం చాలన్నారు. తాజాగా విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో చాలా మంది ఫెయిల్ అయ్యా రన్నారు. మనం విద్యార్థులకు చదవాలని చెప్పాలని, చదవకపోతే ఏమి అవుతారో అన్నది కూడా చెప్పాల న్నారు. ప్రస్తుతం ఎఫ్ఆర్ఎస్ వచ్చిందని కొందరు వార్డెన్లు కంప్యూటర్లను మూలన పడేశారని, నేను తనిఖీలకు వెళ్లినప్పుడు అవి మూలన ఉండటాన్ని గుర్తించానన్నారు. ప్రతి ఒక్కరు కంప్యూటర్లను ఖచ్చితంగా వినియోగిం చాలన్నారు. విద్యార్థులకు ఈగల్ యాప్‌పై అవగా హన కల్పిం చాలన్నారు. విద్యార్థులు రోగాల బారన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హాస్టల్స్‌లో అడ్మిషన్లను పూర్తి చేయాలన్నారు. హాస్టల్స్ విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని పాఠశాల-కళాశాలకు వెళ్లి ఆరా తీయాలన్నారు. నాకు 55 హాస్టల్స్ అన్ని రకాలుగా బాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్లను డీడీ ఆదేశించారు. బీసీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం నాయకులు పలు సమస్యలను డీడీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి, కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో గంగాద్రి, ఉరవకొండ ఏబీసీడబ్ల్యూవో మస్తాన్, జిల్లా కార్యాలయం పర్యవేక్షులు ఆంజినేయులు, క్లర్క్ గాయత్రి, వార్డెన్లు పాల్గొన్నారు.

# సుపరిపాలనపై ఇంటింటికి కరపత్రాల పంపిణీ

మడకశిర టౌన్ జూలై 3 ప్రభతవార్త

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలనపై మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు. నియోజకవర్గంలో గడప గడపకు తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సుపరి పాలనకు సంబంధించిన కరపత్రాలకు ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందించి, వాటిని వివరిస్తున్నారు. సుపరిపాలనతొలి అడుగు కార్యక్రమాన్ని నియోజ కవర్గంలోని రోళ్ల మండలంలో గురువారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి కలిసి ఎం.ఎస్.రాజు.కార్యక్రమాన్ని హట్టేబెట్ట, కల్లురోప్పం, గుడ్డుగురికి, వన్నప్పపాళ్యం, జి.ఎన్.పాళ్యం గ్రామాల్లో నిర్వహించారు. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉత్తమ పరి పాలన, సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్ర మాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజల నుండి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై స్పందన అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. ఎమ్మెల్యే పర్యటించిన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పాఠశాలలు, అంగన్వాడీలు వంటి వాటిలో అందుతున్న సదుపాయాలు, చేయాల్సిన మార్పులు చేర్పులపై కూడా ఎమ్మె ల్యే తగు చర్యలు తీసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు.



ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే రాజు

స్థానిక పార్టీ నాయకులను ప్రజా సమస్యలపై ఉదారంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు సైతం ప్రజలు తమ వద్దకు ఏ సమస్యపై వచ్చినా వాటిని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, అను బంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

తనకల్లు, జూలై 3 ప్రభాతవార్త

మండలంలోని మల్లిరెడ్డిపల్లి పంచాయతీ పెద్దపల్లిలో గురువారం నిర్వహి ంచిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామప్రజలు బాణసంచా పేల్చి ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను పూలమాలలతో సత్కరించారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు, చేయబోతున్న మంచిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. అలాగే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అం జనప్ప, మాజీ మహిళా ఉమెన్ కమీ షన్ మెంబర్ పర్వీన్‌భాను, తనకల్లు మం డల టిడిపి నాయకులు, కార్య కర్తలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్ లు, టిడిపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామ మహిళలు



సమస్యలు తెలుసు కుంటున్న ఎమ్మెల్యే కందికుంట

# ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త

## - మేయర్ వసీంకు అర్బన్ టిడిపి నేతల హెచ్చరిక - మీరు మంచి చేసి ఉంటే 11 సీట్లకు ఎందుకు పరిమితం అవుతారు - పాత్రికేయుల సమావేశంలో టిడిపి నాయకులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు మేయర్ వసీంని హెచ్చరించారు. బుధవారం మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై టిడిపి నాయకులు తీవ్రంగా స్పందించారు. అర్బన్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకట నారాయణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, ఎస్‌సి సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ రాజారావులు గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ లేని పోనీ పనులు చేస్తున్నాడు కాబట్టే ఆయనకు బుద్ధి లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నార న్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపెట్టిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలో మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇలాంటి సమయంలో రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో లాంటి కార్యక్రమాలు పెడితే ఎవరైనా ఇలాగే మాట్లా డుతారన్నారు. మీరు చెప్పినట్టుగా ఐదేళ్లలో మీరు అంత మంచి చేసి ఉంటే ఎందుకు 11 సీట్లకు పరిమితం చేశారని ప్రశ్నించారు. వైసిపికి కనీసం ప్రతి పక్షం హోదా కూడా లేదన్న సంగతి తెలుసుకోవడం లేదన్నారు. మీరు అధికారంలో వుండగా ఏ ఒక్కరికీ మంచి చేయలేదు కాబట్టే ప్రజలు మాకు అధికారం ఇచ్చారన్నారు. గతంలో ఎవరికీ రానంత మెజార్టీతో దగ్గుపాటి ప్రసాద్‌ను గెలిపించారన్నారు. ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏడాది కాలంలోనే మార్పు ఎలా వుంటుందో చూపించారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 118 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పార్టీలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా నగరంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మా పార్టీ కక్ష సాధింపులకు పాల్పడితే వైసిపి నాయకులు ఇంత స్వేచ్ఛగా బయట ఎలా తిరుగుతున్నారన్నారు. ఇప్పటికే మీరు నగరపాలక సంస్థలో అవినీతి గురించి విచారణ జరుగుతోందని మీతో పాటు అనంత వెంకటరామిరెడ్డి కూడా దీని నుంచి తప్పించుకోలేరన్నారు. మీలాగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏదిపడితే అది మాట్లాడరని ఆయన వాస్తవాలు వుంటేనే మాట్లాడుతారన్నారు. ఇప్పటికైనా మేయర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిడిపి నాయకులు సూచించారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# ఈనెల 5వ తేదీన బి .టి .పి పనులు తిరిగి ప్రారంభిస్తాం

## శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకం కింద రెండు మూడు రోజుల్లో నీళ్లు అందుతాయి కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడి

అనంతపురం, జులై 3, (ప్రభాతవార్త బ్యూరో)

కళ్యాణ్ దుర్గం ప్రాంతానికి జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్టు పనులుఈ నెల 5న తిరిగి పునఃప్రారంభం చేస్తున్నామని, ఇక శ్రీరామిరెడ్డి నీళ్లు ఒకటి రెండు రోజుల్లో అన్ని గ్రామాలకు అందుతాయి కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు వెల్లడించారు.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి కళ్యాణదుర్గం నియోజకవర్గము సెట్టూరు మండలంలో గురువారం ఎమ్మెల్యే సురేంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం కింద ఎంపీ ,ఎమ్మెల్యే తదితర టిడిపి నేతలు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉషాశ్రీ చరణ్ ఇక్కడ ఉన్న వనరులను పూర్తిగా దోచేసి, ఇక్కడి నుంచి పలాయనం చిత్తగించింది అని ఆరోపించారు. ఆమెకు బయపడి ఎంపీగా ఉన్న తలారి రంగయ్య కళ్యాణదుర్గం ప్రాంతంలో తిరగడానికి కూడా బయపడి రాలేదు అని, నేడు ఆర్డీటీ పేరు చెప్పి పాదయాత్ర చేశారు అంటే కేవలం ఆయన ఉనికి కోసం మాత్రమే అన్నారు. ఆర్డీటీ కి ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇప్పించే విషయంలో రాష్ట్ర యువనాయకులు మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారని, కేవలం ఒక్క ఆర్డీటీకే ఇలాంటి చారిటి ట్రస్టులు అన్నింటికీ ఇబ్బంది గా ఉంది.. ఇంకా కొందరు ఎదో క్యూ ఆర్ కోడ్ అంటూ గ్రామాల్లోకి వస్తున్నారని, వారికి అక్రమాలు చేయడం స్కాము లు చేయడమే తెలుసని మరి క్యూ ఆర్ కోడ్ అని మీ అకౌంట్లలో డబ్బులు కొట్టేస్తారు జాగ్రత్తగా ఉండా లని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రం గత ఐదేళ్ల సంక్షో భంలో కూరు కు పోయిందని దాన్ని ఏడాది లోనే సంక్షేమం వైపు కుటమి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకు వచ్చారన్నారు.



కార్యక్రమంలోఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎంఎల్ఏ అమిలినేని సురేంద్ర బాబు

# ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తాం

## - ప్రతి విద్యార్థికి తల్లికివందనం - త్వరలో అన్నదాత సుఖీభవ - ఆగస్టు 15 నుంచి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం - ఎమ్మెల్యే పల్లె సింధూరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూలై 3, ప్రభాతవార్త :

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచేందుకు సిఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రజలకు స్పష్టం చేశారు. మండలంలోని తుమ్మల కుంట్లపల్లి పంచాయితీ లోని తుమ్మల కుంట్లపల్లి, తాటిమేకలపల్లి, పెద్దసాని వారిపల్లి గ్రామాలలో గురువారం సర్పంచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన "సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూట మి ప్రభుత్వం' ' కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరి ంచారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం దిశగా అధికారు లను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లా డుతూ. ..సిఎం చంద్రబాబు నాయుడుకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అనా న్నరు. ఒక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. 70 పైచిలుకు వయసులో కూడా భావితరాల అవస రాలకు ఏమి కావాలో వాటిని సమకూర్చేందుకు తపన పడుతున్న మహో న్నత వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీలు విడుదల చేసిన మ్యానిఫెస్టోను వందశాతం అమలు చేస్తామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు అందించామన్నారు. గత వైసిపి పాలనలో దఫదఫాలు రూ 250 పెంచిన సంగతి మీకు తెలిసిందే కదా అన్నారు. అలా కాకుండా ఒకే సారి వృద్ధులకు, వితంతువులకు రూ 4 వేలు, దివా ్యంగులకు రూ 6 వేలు, దయాలసిస్, తలసేమియా మంచాన పడ్డవారికి రూ 15 వేలు పింఛన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతు ందన్నారు. ఇంట్లో ఎంత మంది చదువుతున్నా వారి తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమచేశామన్నారు. త్వరలోనే అన్నదాతలకు అన్న దాత సుఖీభవ నిధులు విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేశామ న్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సుప్ర యాణం కల్పిస్తా మన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిడెంర్లు అంది స్తున్నా మన్నారు. అంతే కాకుండా అన్నా క్యాంటీన్ల పునరుద్ధ రణ, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ 4500 కోట్లతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. ఇవే కాకుండా మ్యానిఫెస్టోలోని అన్ని హామీలు అమలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందన్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం పాఠశా లలో రెండవ తరగతి, 4వ తరగతి విద్యార్థులకు గణితపాఠాలు బోధించారు. మధ్యాహ్న భోజనం, బోధన పరమైన విశాయా లపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్య త్తుకు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నారని ప్రభుత్వ ఆశయ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఇదే సందర్భంలో గొర్రెలకు నట్టల మందులను వేశారు. ఎమ్మెల్యే వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ భుక్యా కాలేనాయక్, రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి అంజినప్ప, మండల తెలుగు యు వత అధ్యక్షుడు వీరారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగినాయుడు, సర్పంచ్ శకంర్‌రెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, బాలక్రిష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, రాజారెడ్డి, జయమ్మ, టిఎన్ఎస్ఎఫ్ ఇర్ఫాన్, మునినాయుడు, డీలర్ రాజు, మహేశ్వ ర్‌రెడ్డి, చంద్ర బిజెపి నాయకులు శరత్‌కుమార్‌రెడ్డి, బోయపల్లి శివారెడ్డి, హరూన్, నాగరాజు, శ్రీనివాసులు, కుర్లి గంగిరెడ్డి, ఇర్షాద్, అబ్లూ, జెరిపిటి ప్రసాద్‌తో పాటు ఏపియం రవీంద్ర, ఏపిఓ మంజులతో పాటు అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

# సబ్ రిజిస్ట్రార్ శ్రీరాములు సేవలు మరువలేనివి

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి పి.విజయలక్ష్మి

అనంతపురం న్యూటౌన్, జూలై 3 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ గత నెల జూన్ 30న పదవీ విరమణ పొందిన శ్రీరాములును గురువారం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి పి.విజయలక్ష్మి తన ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ...సబ్ రిజిస్ట్రార్ శ్రీరాములు మొదట ఐజి కార్యాలయంలో పనిచేస్తున్నప్పటి నుంచి తనకు బాగా తెలుసునని, ఆయన 35 ఏళ్ల ఉద్యోగ సర్వీసులో మొదటి రోజు నుంచి ఎలాగా ఉన్నారో పదవీ విరమణ పొందిన రోజు నాటికి కూడా అలాగే ఉన్నారన్నారు. ఆయనలో ఎలాంటి చిన్న మార్పు లేకుండా ఒకే ఆలోచనతో పనిచేయడం శ్రీరాములకే సొంతమన్నారు. ఆయన సేవలను స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో మరవు లేనివి అన్నారు. ఆయన పదవీ విరమణ పొందిన తర్వాత ఆయు ఆరోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి సుఖఃసంతోషంగా జీవించాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ శ్రీరాములు మాట్లాడుతూ ...తాను 1990 నవంబర్‌లో ఐజి కార్యాలయంలో ఉద్యోగంలో చేరానని, అక్కడ దాదాపు 18 ఏళ్లు పనిచేసిన తర్వాత 2007లో సబ్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది అనంతపురం రూరల్‌కు బదిలీ అయ్యానన్నారు. అక్కడ రెండేళ్లు పనిచే సిన తర్వాత 2010-2014 వరకు అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశానని, 2014 అక్టోబర్ నుండి అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశానని, 2019లో ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశానని, తర్వాత 2022 నుండి కర్నూల్ జిల్లా అవుకుకు బదిలీ అయ్యానని, 2024 సెప్టెంబర్‌లో అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ అయ్యి 2025 జూన్ 30న పదవీ విరమణ పొం దానని తెలిపారు. తన ఉద్యోగ సర్వీసులో తనకు సహకరిం చిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులకు, సబ్ రిజిస్ట్రార్లకు, ఉద్యోగులకు, డాక్యు మెంట్ రైటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి, ఆడిట్ డిఆర్ కార్యాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.



సబ్ రిజిస్ట్రార్ శ్రీరాములును సన్మానిస్తున్న డిఐజి పి.విజయలక్ష్మి, సిబ్బంది

# తల్లికి వందనం మా ఇంట్లో పిల్లలందరికీ వచ్చింది - ఎమ్మెల్యేకు తెలిపిన ప్రజలు

## - పార్టీలు చూసి పథకాలు ఇచ్చే ప్రభుత్వం కాదు ఇది, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత.

అనంతపురం రూరల్, జూలై 03 ప్రభాతవార్త

మా ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం అందింది.. నాకు 1వ తేదిన ఇంటి వద్దకే 4వేల రూపాయలు పింఛన్ అందించి పెద్ద కొడుకులా ఆదుకు ంటున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు.. ఇదీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఎదురవుతున్న అనుభవాలు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 2వ రోజు ఆమె అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల బీ.సీ.కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రతి ఇంటి వద్ద ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఆహ్వానించారు. ఎమ్మెల్యే సునీత పథకాల పేర్లు చదువుతూ ఇందులో ఏవి వచ్చాయి.. ఏవి రాలేదు.. రాకపోతే దానికి కారణాలు ఏంటన్నది వివరిస్తూ ముందుకు సాగారు. అయితే గత ప్రభుత్వంలో తొలిగించిన పింఛన్లు, రేషన్ కార్డుల గురించి పలువురు ప్రస్తావించారు. వీటిన్నింటినీ రాసుకుని కచ్చితంగా త్వరలోనే మీకు పింఛన్లు, రేషన్ కార్డులకు అనుబంధంగా వచ్చే పథకాలన్నీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో పాటు గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా కందులు అందజేస్తోందన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అలాగే గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సాము హిక సీమంతాల కార్యక్రమంలో కూడా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభు త్వం అందించే పథకాలపై అంతటా సంతోషం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులు తెలిపిన వాటర్ ట్యాంక్ తో పాటు ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఉన్న బూత్ ఇన్ ఛార్జిలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు వివరించడంతో పాటు వారి సమస్యలు కూడా తెలుసుకో వాల న్నారు. అవన్నీ తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా పరిష్కరిస్తామ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుకున్న ప్రకారం ప్రతి ఇంటి స్పందన తెలిసే విధంగా యాప్‌లో అప్ లోడ్ చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ అను బంధ సంఘాల అధ్యక్షులు, నియోజ వర్గ, మండల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జిలు, నాయ కులు, డైరెక్టర్లు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు...



కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న ఎంఎల్ఏ పరిటాల సునీత

# ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా(వైద్యం), జూలై 3, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని క్షయ వ్యాధి గ్రస్తులతో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహార పదార్థాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో 1172 మంది టీబీ పేషెంట్లు చికిత్స పొందుతున్నారని అన్నారు. వారికి జిల్లాలో గల రెండు కంపెనీల సహకారంతో పౌష్టికాహారం ఆరు నెలల చొప్పున అందించనున్నట్లు తెలియజేశారు. ప్రతి వ్యాధిగ్రస్తుడు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు కూడా తీసుకోవాలని అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. తొలుత జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ క్షయ వ్యాధి రోగులకు 1 కేజీ కంది బేడలు, 1 కేజీ రాగి పిండి, 1 కేజీ గోధుమపిండి, 1 కేజీ శెనగపిండి, 1 కేజీ వేరుశెనగ నూనె, 30 కోడిగుడ్లు, 250 గ్రాముల చిక్కి బర్ఫీలు, 1 కేజీ శనగలు, 8 రకాల పౌష్టికా హా ర పదార్థాల కిట్టును క్షయ వ్యాధి గ్రస్తులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సింగ్వా కంపెనీ ప్రతినిధులు శ్రీరాములు, ఏజీ అండ్ పి కంపెనీ ఆదిత్య, డిఎస్ఓ వంశీకృష్ణ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మధుసూదన్, డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ ఎస్ ఏ సునీల్ కుమార్, ఎం ఓ డి టి సి డాక్టర్ గాయత్రి, టీ బి సిబ్బంది మరియు టీబి వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.